క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే రాక

ధర్మసాగర్ : వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామానికి నేడు (సోమవారం) హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్, హనుమకొండ జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్ రానున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మారుపాటి మహేందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎర్రబెల్లి గ్రామంలో ×కంటి వెలుగు₹ కార్యక్రమాన్ని, ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ×మన ఊరు–మన బడి₹ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన మౌలిక వసతులు, అభివృద్ధి చేసిన భవనాలను ప్రారంభిస్తారని వివరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

'కేంద్ర' విధానాలకు నిరసనగా 'ప్రజాపోరు'

ఎల్కతుర్తి : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ప్రజాపోరు యాత్ర చేపట్టనున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ జాతీయ సమితి పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ తప్పుడు విధానాలకు నిరసనగా ×మోడీని గద్దె దించండి..దేశాన్ని కాపాడండి₹ నినాదంతో చేపట్టనున్న ప్రజాపోరు యాత్ర జిల్లాలోని కమలాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లో కొనసాగనున్నట్లు తెలిపారు. పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావుతోపాటు ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లా కార్యదర్శులు హాజరు కానున్నట్లు వివరించారు. యాత్రలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు మర్రి శ్రీనివాస్, కర్రె లక్ష్మణ్, రాజ్‌కుమార్, కామెర వెంకటరమణ, నిమ్మల మనోహర్, చంద్రమౌళి, తండ మొండయ్య పాల్గొన్నారు.

ఘనంగా పునరావర్తన ప్రతిష్ఠ



కమలాపూర్ : మండలంలోని ఉప్పల్ గ్రామంలోని పురాతన శ్రీ భవానీ సమేత సాంబమూర్తి ఆలయంలో శివలింగం విగ్రహాలు, ప్రాసాదం పునరావర్తన ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ శైవాగమ పండితుడు బ్రహ్మశ్రీ కోమళ్లపల్లి సంపత్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ వంశ పారంపర్య అర్చకుడు గోవర్ధనగిరి నర్సయ్య శర్మ పలువురు అర్చకులతో కలిసి ఆలయంలోని శివలింగాన్ని, దేవతా మూర్తుల విగ్రహాలను కళాపకర్షణ చేసి బాలాలయంలో విగ్రహాలను శైవాగమ శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్‌రావు, ఎంపీటీసీ ఎర్రబెల్లి సంపత్‌రావు, నాయకులు నాయినేని తిరుపతిరావు, ఎర్రబెల్లి శ్రీధర్ రావు, వాణిరావు, రాంచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

హన్మకొండ: డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆలోచన విధానాలను గ్రామీణ ప్రాంతాల ప్రజల వద్దకు తీసుకెళ్లి వారిని మరింతగా చైతన్యం చేయాల్సిన బాధ్యత అంబేడ్కర్ సంఘం కార్యకర్తలపై ఉందని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య సూచించారు. బాలసముద్రంలోని ఏకశిల పార్కులో తెలంగాణ అంబేడ్కర్ సంఘం హనుమకొండ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జిల్లా ఇన్‌చార్జ్ మేకల చేరాలు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జన్ను నర్సయ్య మాట్లాడుతూ ఇటీవల కాలంలో అంబేడ్కర్ జపం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన ఆశయ సాధనకు చేసిందేమీ లేదని విమర్శించారు. సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల ఆనంద్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కంజర్ల మహేష్, నాయకులు అంబాల ఆర్యరాజ్, తాళ్లపల్లి ఐలయ్య, తాళ్లపల్లి అశోక్, జయరాజు, వి.కుమారస్వామి, ఆశీర్వాదం, సారయ్య, సుధాకర్, శేఖర్ పాల్గొన్నారు.

ఖాళీలను భర్తీ చేయాలి

కేయూ క్యాంపస్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ నిర్వహించింది నిరుద్యోగుల మార్చ్ కాదని బీజేపీ కార్యకర్తల మార్చ్ అని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్‌చంద్ర, కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ ఎద్దేవా చేశారు. చిత్తశుద్ధి ఉంటే కేంద్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేయూలో ఆదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో శరత్, ప్రశాంత్ మాట్లాడారు. దేశంలో నిరుద్యోగం తాండవిస్తుంటే రుద్యోగ మార్చ్ నిర్వహించటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కేంద్రంలోని 16 లక్షల ఉద్యోగాల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్‌వీ కోఆర్డినేటర్ లంక రాజగోపాల్, బాధ్యులు కందికొండ తిరుపతి, ప్రశాంత్, వస్తం అనిల్, వినోద్, సాయి, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అంటేనే భరోసా

● ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే చల్లా



కండువా కప్పుతున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

ఆత్మకూరు : బీఆర్ఎస్ అంటేనే భరోసా అని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. పరకాల మండలంలోని దామెర క్రాస్‌రోడ్స్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో వెంకటాపురం, హైబోత్‌పల్లె, లక్ష్మీపురం, మల్లక్కపేట, నాగారం గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడారు. అన్ని వర్గాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తోందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మీద బీజేపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పని చేస్తోందన్నారు. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలో అమలౌతున్న పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ కూడా అమలు కావడం లేదన్నారు. కేంద్రప్ర భుత్వానికి ప్రజలపై ప్రేమ ఉంటే గ్యాస్, పెట్రోల్, డీజిల్, ఇతర నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలందరూ గ్రామాల్లో ప్రజల్లో ఉంటూ పార్టీ కార్యక్రమాలను వివరించి చైతన్యవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలువేరు మొగిలి, నాయకులు నేతాని శ్రీనివాస్‌రెడ్డి, సాంబరెడ్డి, బొజ్జం రమేష్, మునిగల సురేందర్‌రావు పాల్గొన్నారు.

పార్టీలో పలువురి చేరిక..

పరకాల మండలంలోని హైబోతుపల్లెకు చెందిన మీరా సాహెబ్ , రఫీక్, షకూర్, తదితరులు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

చేనేత కార్మికుల సంక్షేమమే లక్ష్యం



చంద్రమౌళికి నియామక పత్రం అందిస్తున్న నాయకులు

పరకాల : చేనేత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పద్మశాలి సేవా సంఘం పాటుపడాలని ఆ సంఘం పరకాల, నడికూడ మండల కమిటీల అధ్యక్షులు దాసరి భిక్షపతి, గాదె శంకరయ్య ఆకాంక్షించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రొఫెసర్ చందా మల్లయ్య ఆదేశాల మేరకు సంఘం పోచారం, వెల్లంపల్లి గ్రామ కమిటీలను పట్టణంలో ఆదివారం ప్రకటించారు. వెల్లంపల్లి గ్రామ కమిటీకి అధ్యక్షుడుగా ఐత సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా బంక రవి, కోశాధికారిగా బొద్దుల సదానందం ఎన్నికయ్యారు. అలాగే పోచారం గ్రామ కమిటీ అధ్యక్షుడుగా గడ్డం చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా దోమల చంద్రమౌళి, కోశాధికారిగా దాసి వెంకటేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం పరకాల, నడికూడ మండల కమిటీల అధ్యక్షుడు భిక్షపతి, శంకరయ్య మాట్లాడారు. నూతన కమిటీలకు ఎన్నికైన వారు రాష్ట్రస్థాయి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉంటుందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేయాల్సి ఉందన్నారు. పద్మశాలి కులస్తులు ఐక్యంగా ఉంటూ హక్కులను సాధించుకోవాలని, సమస్యలను పరిష్కరించుకోవాలని ఆకాంక్షించారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన



వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఎల్కతుర్తి : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద దివంగత నేతలు బొమ్మల కట్టయ్య, కర్రె నారాయణ జ్ఞాపకార్థం గూడె శ్యామ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. హనుమకొండలోని శరత్ మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాల్టీ ఐ హాస్పిటల్, డాక్టర్ అప్సర స్మైల్ డెంటల్ క్లినిక్‌ల సహకారంతో పలువురికి జనరల్, డెంటల్ చెకప్ చేయడంతోపాటు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేశారు. సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, ఎస్సై జక్కుల పరమేష్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, సందీప్, బొకూరి రజిత, రాజేశ్వర్‌రావు, రవికుమార్, సాతూరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న శ్రీనివాసరావు

రామన్నపేట: జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ములుగురోడ్డు సమీపంలోని గార్డియన్ ఆస్పత్రిలో సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై ఆదివారం అవగాహన కల్పించారు. ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వరంగల్ అగ్నిమాపక కేంద్రం ఫైర్ ఆఫీసర్ ఎ.శ్రీనివాసరావు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల్లో మృతి చెందిన వారి జ్ఞాపకార్థం ప్రతిఏటా ఏప్రిల్ 14నుంచి 20వ తేదీ వరకు జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్, ఆస్పత్రి సిబ్బంది ఆజాద్, ఎస్.వెంకటేశ్వర్లు, రాజేశ్వర్, బి.యాదగిరి, బి.గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులపై వివాదం

హసన్‌పర్తి: 55వ డివిజన్ భీమారంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులపై వివాదం నెలకొంది. స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్అండ్‌బీ అధికారులు వ్యవహరించిన తీరు పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భీమారం సెంటర్ నుంచి బొడ్రాయి వరకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారు. అయితే, బొడ్రాయి వద్ద నుంచి, భీమారం మెయిన్ సెంటర్ నుంచి కానీ విస్తరణ పనులు చేపట్టాలి. అయితే, మధ్యలో నుంచి విస్తరణ పనులు చేపట్టారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

సమాచారం ఇవ్వకుండానే..

ఇటు బొడ్రాయి, అటు మెయిన్ సెంటర్‌కు మధ్యలో ఉన్న ఓ ప్రార్థన మందిరం ప్రహరీ నుంచి పనులకు శ్రీకారం చుట్టారు. దీంతో ఆ వర్గం వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలి నుంచి లేదా తుది నుంచైనా విస్తరణ పనులు చేపట్టాల్సి ఉండగా, ప్రార్థన మందిరం నుంచి పనులు ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నిస్తున్నారు. మళ్లీ ప్రహరీ నిర్మాణం చేపట్టాలంటే రూ.లక్ష ఖర్చు అవుతుందని అన్నారు. బాధితులతో సమావేశం ఏర్పాటు చేయకుండానే అధికారులు, ప్రజాప్రతినిధులు ఏకపక్షంగా పనులు చేపట్టడంపై స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు.

ఉపవాస దీక్షతో దానగుణం పెంపు



ఖిలా వరంగల్: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



హన్మకొండ: విందు స్వీకరిస్తున్న ముస్లింలు

ఖిలా వరంగల్: రంజాన్ ఉపవాస దీక్షతో ముస్లింల్లో సేవా, దానగుణం మరింతగా పెంపొందుతాయని తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్, ఈద్గా మసీదు ఉపాధ్యక్షుడు ఎంఏ.జబ్బార్ అన్నారు. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి శంభునిపేటలో ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై చాంద్‌పాషా, హైమాద్‌ఖాన్, సమీనా, అమ్జద్, ఎండీ.షఫీ, స్థానిక కార్పొరేటర్ పోశాల పద్మ, పోశాల స్వామి, మోహన్, తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ జబ్బార్‌తో కలిసి మాట్లాడారు.

మత సామరస్యానికి రంజాన్ ప్రతీక

హన్మకొండ: మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీక అని హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త జాన్ అన్నారు. హనుమకొండ సుబేదారిలోని రాయల్ ఫంక్షన్‌హాల్‌లో జాన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జాన్ మాట్లాడుతూ తన తండ్రి హనుమకొండలో ఉద్యోగం చేశారని, తాను ఇక్కడే చదువుకున్నానని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో ఖుస్రుపాషా, సైలాని బాబా, అజీజ్‌బేగ్, మక్దూమ్ పాల్గొన్నారు.



6వ డివిజన్‌లో ఇఫ్తార్ విందు

6వ డివిజన్‌లో ఇఫ్తార్ విందు

నయీంనగర్: 6వ డివిజన్‌లో ఆదివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్రిస్టియన్లు, ముస్లింలు పరస్పరం పండ్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చెన్నం మధు మాట్లాడుతూ క్రిస్టియన్లు, ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో గురుద్వార్ అధ్యక్షుడు మహేందర్‌సింగ్, మసీదు అధ్యక్షుడు బాబా భయ్యా, ఖుద్దుస్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం మహిళల దీక్ష



ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లికి గ్రామానికి చెందిన గౌడ సంఘం మహిళలు తమ భూమి తమకే చెందాలంటూ గ్రామంలో చేపట్టిన దీక్ష ఆదివారం 17వ రోజుకు చేరుకుంది. వివరాలిలా ఉన్నాయి. గౌడ సంఘం మహిళలు వారి సంఘానికి చెందిన ఎనిమిది ఎకరాల భూమిలో మూడెకరాలు హనుమకొండకు చెందిన ఓ వ్యక్తికి విక్రయించారు. కొనుగోలు చేసిన వ్యక్తి రూ.40 లక్షలు చెల్లించి మిగతా డబ్బులు ఇవ్వలేదు. ఈ క్రమంలో పూర్తిగా డబ్బులు ఇవ్వకుండా తమను ఇబ్బంది పెడుతున్నాడంటూ మహిళలు దీక్ష కొనసాగిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేయాలని మహిళలు కోరుతున్నారు. సుమారు 60 మంది మహిళలు దీక్షలో పాల్గొనడం గమనార్హం.

పాముకాటుతో మహిళ మృతి



ఎల్కతుర్తి : పొలం పనులకు వెళ్లిన మహిళ పాము కాటు బారిన పడి మృతి చెందిన ఘటన మండలంలోని దండేపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై జక్కుల పరమేష్ కథనం ప్రకారం.. ఆ గ్రామానికి చెందిన మాచర్ల స్వప్న (40) వరికోతల కోసం ఆదివారం పొలం పనులకు వెళ్లి పాము కాటుకు గురైంది. తోటి కూలీలు, రైతులు గమనించి ఆమెను వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చేర్చారు. కాగా స్వప్న పరిస్థితి విషమించి మృతి చెందింది. మృతురాలి భర్త మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.


దళిత కాలనీల్లో విద్యుత్ సరఫరా బంద్

హసన్‌పర్తి: మండలం వంగపహాడ్‌లోని దళిత కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఈ కాలనీల్లోని కొంతమంది వినియోగదారులు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారని అధికారులు గుర్తించి కరెంట్ కనెక్షన్ కట్ చేశారు. అవసరమైతే కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇక్కడ 220 ఎస్సీ కుటుంబాలు ఉండగా, 160 కుటుంబాలు మాత్రమే విద్యుత్ సర్వీస్‌ను కలిగి ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. సర్వీస్ లేని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు రూ.వేయితో పాటు కులం, ఆధార్‌కార్డు సమర్పించాలని సూచించారు. అయినప్పటికీ ఆ కుటుంబాలు స్పందించపోగా, విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నాయి. ఈక్రమంలో నాగారం సబ్‌స్టేషన్ ఏఈ తరుణ్‌కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణతో పాటు సిబ్బంది ఎస్సీ కాలనీల్లో ఆదివారం పర్యటించారు. కరెంట్ లేక తాము రెండు రోజులుగా చీకటిలో మగ్గుతున్నామని అధికారుల ఎదుట బాధితులు వాపోయారు.

వీడుతున్న భ్రమలు

హన్మకొండ: బీఆర్ఎస్, బీజేపీ పట్ల ప్రజలు తమ భ్రమలు వీడుతున్నారని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి విమర్శించారు. హనుమకొండ హౌసింగ్ బోర్డులో ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో కేఎల్ఎన్.రెడ్డి కాలనీకి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరగా, వారికి కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి రాఘవరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలీ, కాంగ్రెస్ నాయకులు రఘుపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, యాకూబ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ సంఘం కార్యవర్గం ఎన్నిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు

మడికొండ: మడికొండ అంబేడ్కర్ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎడబోయిన ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా జవ్వాజి కిషన్, కోశాధికారిగా మూల ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా రొడ్డ దయాకర్, జిట్ట అనిల్, కాగిల శంకర్, సహాయ కార్యదర్శిగా మూల నవీన్‌కుమార్, మద్దెల కుమార్, గుండాల రమేష్, దార సతీష్, కార్యవర్గ సభ్యులుగా జానపట్ల రాజు, అక్కపెల్లి వెంకటస్వామి, అంకేశ్వరపు రాము, జిట్ట సదానందం, దాసరి ప్రణీత్, నెలకంటి వెంకటేష్, చెన్నమల్ల భాస్కర్ ఎంపికయ్యారు. యూత్ అధ్యక్షుడిగా అంకూస్ రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా దార ధనుంజయ్‌ను ఎన్నుకున్నారు.

'కేంద్ర' పథకాలతోనే అభివృద్ధి



ర్యాలీలో రావు పద్మ, తదితరులు



బీజేపీలో చేరిన గోపాల్‌పూర్ గ్రామస్తులు

● బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ

ఎల్కతుర్తి : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతోనే పల్లెల్లో, పట్టణాల్లో అభివృద్ధి జరుగుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ తెలిపారు. మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుడితాటి చిరంజీవి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆదివారం ఆమె ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణాల నుంచి గ్రామ స్థాయి వరకు అభివృద్ధి కార్యక్రమాలన్నీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతోనే జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామి పనులు, వైకుంఠధామాలు, పేదలకు ఉచితంగా ఆరు కిలోల రేషన్ బియ్యం అందజేస్తున్న ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై పలువురు బీజేపీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీని మరింత పటిష్టపర్చేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. గ్రామం నుంచి సుమారు 200 మంది బీజేపీలో చేరగా వారికి ఆమె కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తొలుత గ్రామంలో నాయకులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. కోలాట నృత్యాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ మురళీధర్‌గౌడ్, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చాడ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు పృథ్వీరాజ్, నాయకులు ఆడెపు శ్రీవర్ధన్, కంచర్ల శంకరయ్య, జనగాని కిష్టయ్య, చిదురాల వెంకటేష్, పల్లెపాటి మధూకర్, ప్రకాశ్, శ్రీకాంత్, బిట్ల లింగయ్య, పాటి భగవాన్, రాజేందర్, జితేందర్ పాల్గొన్నారు.

అవయవ దానానికి ముందుకు రావాలి



నారాయణ కుటుంబ సభ్యులకు జ్ఞాపిక అందజేస్తున్న శ్రవణ్‌కుమార్

కమలాపూర్ : ప్రజలు నేత్ర, అవయవ, శరీర దానాలకు ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్ కోరారు. మండల కేంద్రానికి చెందిన సందనాల నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. ఈ క్రమంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదాత సందనాల నారాయణ సంస్మరణ సభ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. తన తండ్రి నారాయణ నేత్రాలు దానం చేసిన రామగుండం రీజియన్ సింగరేణి సేఫ్టీ విభాగం జనరల్ మేనేజర్ సందనాల సాంబయ్యతోపాటు ఆయన కుటుంబ సభ్యుల ఔదార్యాన్ని, ఆదర్శాన్ని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులతోపాటు పలువురు సింగరేణి జనరల్ మేనేజర్లు కొనియాడి జ్ఞాపిక అందజేశారు. అనంతరం డాక్టర్ భీష్మాచారి నేత్ర, శరీర, అవయవ దానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ప్రభాకర్‌రావు, శ్రీనివాస్, సింగరేణి భూపాలపల్లి జనరల్ మేనేజర్ జి.శ్రీనివాసరావు, సేఫ్టీ విభాగం కార్పొరేట్ జీఎం కె.గురువయ్య, ఆర్జీ–3 జీఎం టీపీ.రావు, రెస్క్యూ జీఎం ఎస్.వెంకటేశ్వర్లు, సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ మెండు రాధిక రమేష్, మాజీ వైస్ ఎంపీపీ బైరి దశరథం తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం మండల కమిటీ ఎన్నిక



దయాకర్, విక్రంలను సత్కరిస్తున్న పద్మశాలీ సంఘం జిల్లా నాయకులు

ఐనవోలు : తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడిగా ఆడెపు దయాకర్‌ను, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు విక్రంను ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సంఘం ఆత్మీయ సమావేశంలో తొలుత సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద మల్లయ్య ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు రాజేంద్ర ప్రసాద్, గజ్జెల్లి రవీందర్, వలుపదాసు శ్యామ్, చందన, మురళీకృష్ణల పర్యవేక్షణలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సంఘం జిల్లా నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గజ్జెల్లి శ్రీరాములు, మండల ముఖ్య సలహాదారు వడిచర్ల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆడెపు భాస్కర్, గణేష్, మండల నాయకులు పూర్ణచందర్, రజినీకాంత్, బేతి మధుసూదన్, వేంకటేశ్వర్లు, పాము శ్రీనివాస్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బూర్జువా పార్టీలతో పొత్తుతో నష్టం



సమావేశంలో మాట్లాడుతున్న పెద్దారపు రమేష్

వరంగల్ చౌరస్తా: సమాజంలో పెరిగిపోతున్న దోపిడీకి వ్యతిరేకంగా కష్టజీవుల రాజ్యం కోసం కలిసి ఉద్యమించాల్సిన కమ్యూనిస్టు పార్టీలు.. బూర్జువా పాలక పార్టీలతో పొత్తులు పెట్టుకోవడం వల్ల ఐక్యతకు విఘాతం ఏర్పడుతోందని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు. వరంగల్ అండర్ బ్రిడ్జికి సమీపంలోని ఓంకార్ భవన్‌లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మతోన్మాద నియంతృత్వ విధానాల వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అమరజీవి మద్దికాయల ఓంకార్ చూపించిన బాటలో పార్టీ ముందుకు సాగుతోందని చెప్పారు. గౌస్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఈనెల 19న రాయపర్తి మండలంలోని కొత్తూరు గ్రామంలో 51 ఫీట్ల స్తూపాన్ని ఆవిష్కరించనున్నట్లు వివరించారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మంద రవి, జిల్లా కమిటీ సభ్యులు ఐతం నాగేష్, అప్పనపురి నరసయ్య, నగర నాయకులు రాయినేని ఐలయ్య, గోరంటాల శరత్‌బాబు, పరిమిళ్ల గోవర్ధన్ రాజు, సుధీర్, ప్రేమలత, అనుష పాల్గొన్నారు.

'ఆస్పత్రికి జయశంకర్ పేరు పెట్టాలి'



నినాదాలు చేస్తున్న సేవా సమితి నాయకులు

వరంగల్ చౌరస్తా: వరంగల్ సెంట్రల్ జైలు స్థానంలో నూతనంగా నిర్మిస్తున్న ఆస్పత్రికి తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరు పెట్టాలని ద్రావిడ సేవా సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్‌చారి డిమాండ్ చేశారు. వరంగల్ నగరంలోని చార్‌బౌళిలోని ఎంఎస్ఏ ఫంక్షన్ హాల్‌లో ద్రావిడ సేవా సమితి ఆధ్వర్యంలో విశ్వకర్మల ఆత్మీయ అంతర్మథనం కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో విశ్వకర్మల పాత్ర చాలా కీలకమైందని గుర్తుచేశారు. జయశంకర్ సార్ పాత్ర ఎనలేనిదని, ఆయన జీవితాంతం తెలంగాణ కోసం కృషి చేశారని కొనియాడారు. ప్రభుత్వ ఆదరణ లేక, ప్రపంచీకరణతో రాష్ట్రంలోని సుమారు 15లక్షల మంది విశ్వకర్మలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈక్రమంలో విశ్వకర్మలకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అడ్వకేట్ మట్టెవాడ విజయ కుమార్, ఐలాపురం వేణుచారి, పీఆర్ వెంకటరమణ, సుబోదాచారి, సర్వేష్ చారి పాల్గొన్నారు.